# 220

**II**

Total No. of Questions : **21**
Total No. of Printed Pages : **2**

*Regd. No.* | | | | | | | | | | |

2031763

## Part - III
## PHYSICS - PAPER - II
(Telugu Version)

**Time : 3 Hours** **Max. Marks : 60**

*గమనిక : ఈ క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి.*

*(i) విభాగము – **A** లోని అన్ని ప్రశ్నలకు, విభాగము – **B** లోని ఆరు ప్రశ్నలకు, విభాగము – **C** లోని రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానములు వ్రాయవలెను.*

*(ii) విభాగము – **A** లోని ప్రశ్నల సంఖ్య 1 నుండి 10 వరకు 'అతి స్వల్ప' సమాధాన ప్రశ్నలు. ఒక్కొక్క ప్రశ్నకు 2 మార్కులు. ఈ సమాధానములు ఒకే చోట వరుస క్రమములో వ్రాయవలెను.*

*(iii) విభాగము – **B** లోని ప్రశ్నల సంఖ్య 11 నుండి 18 వరకు 'స్వల్ప' సమాధాన ప్రశ్నలు. ఒక్కొక్క ప్రశ్నకు 4 మార్కులు.*

*(iv) విభాగము – **C** లోని ప్రశ్నలకు ప్రశ్న సంఖ్య 19 నుండి 21 వరకు 'దీర్ఘ' సమాధాన ప్రశ్నలు. ఒక్కొక్క ప్రశ్నకు 8 మార్కులు.*

---

### విభాగము – A

గమనిక : అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి : **10x2=20**

**1.** విక్షేపణం అంటే ఏమిటి ? సాపేక్షంగా ఏ రంగు అధికంగా విక్షేపణ చెందుతుంది ?

**2.** ఆంపియర్, బయోట్–సవర్ట్ నియమాలను తెలపండి.

**3.** భూమి ధృవాల మధ్య ఉండే అయస్కాంత సూదికి ఏమవుతుంది ?

**4.** ఒక ప్రదేశంలో భూఅయస్కాంత క్షేత్రం క్షితిజ సమాంతర అంశం $2.6 \times 10^{-5}$ T , అవపాత కోణం 60° అయితే ఆ ప్రదేశంలోని భూఅయస్కాంత క్షేత్రం విలువ ఎంత ?

**5.** $L = 2.0$ H, $C = 32$ μF, $R = 10$ Ω లు ఉన్న శ్రేణి వలయం LCR యొక్క అనునాద పౌనఃపున్యం $\omega_r$ ను కనుగొనండి ?

**6.** విద్యుదయస్కాంత తరంగాల ఉత్పత్తి సూత్రం ఏమిటి ?

**7.** హైసన్‌బర్గ్ అనిశ్చితత్వ సూత్రాన్ని పేర్కొనండి.

**8.** సీజియంకు పని ప్రమేయం 2.14 eV అయితే సీజియంకు ఆరంభ పౌనఃపున్యాన్ని కనుక్కోండి.

**9.** NAND ద్వారం నిజపట్టికను రాయండి. AND ద్వారంతో ఇది ఏ విధంగా విభేదిస్తుంది ?

**10.** మాడ్యులేషన్ నిర్వచించండి. దాని ఆవశ్యకత ఎందుకు ?



2031763

## విభాగము - B

**గమనిక :** ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి : **6x4=24**

**11.** ఒక పుటాకార దర్పణ నాభ్యాంతరాన్ని నిర్వచించండి. దర్పణ వక్రతా వ్యాసార్థం నాభ్యాంతరానికి రెట్టింపు ఉంటుందని నిరూపించండి.

**12.** మీ కన్ను పృథక్కరణ సామర్థ్యాన్ని మీరు ఏ విధంగా నిర్ధారిస్తారు ?

**13.** విద్యుత్ డైపోల్ మధ్యలంబ తలంపై ఏదైనా బిందువు వద్ద విద్యుత్ క్షేత్ర తీవ్రతకు సమానాన్ని ఉత్పాదించండి.

**14.** సమాంతర పలకల కెపాసిటర్ కెపాసిటెన్స్‌కు సమాసాన్ని ఉత్పాదించండి.

**15.** 10 A విద్యుత్ ప్రవహిస్తున్న బాగా పొడవైన రెండు తీగలను ఒకదానికొకటి సమాంతరంగా 1 m దూరంలో ఉంచారు. వాటి మధ్య ఏకాంక పొడవుకు పనిచేసే బలం ఎంత ?

**16.** ఒక వలయంలో విద్యుత్ ప్రవాహం 5.0 A నుంచి 0.0 A కి 0.1 s లో పడిపోయింది. 200 V సగటు విద్యుచ్ఛాలక బలం ప్రేరితం అయితే, ఆ వలయం స్వయం ప్రేరకత్వాన్ని అంచనా వేయండి ?

**17.** హైడ్రోజన్ పరమాణువు యొక్క బోర్ సిద్ధాంతం పరిమితులు ఏమిటి ?

**18.** ఏకదిక్కరణం అంటే ఏమిటి ? పూర్ణతరంగ ఏకదిక్కరణి పనిచేసే విధానాన్ని వివరించండి.

## విభాగము - C

**గమనిక :** ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి : **2x8=16**

**19.** డాప్లర్ విస్థాపనము అంటే ఏమిటి ? నిశ్చలస్థితిలోని ఒక జనకం దృష్ట్యా పరిశీలకుడు చలనంలో ఉన్నపుడు వినపడే ధ్వని దృశ్య పౌనఃపున్యానికి ఒక సమాసాన్ని పొందండి.

**20.** (a) ఒక విద్యుత్ జాలానికి కిర్కాఫ్ నియమాలను తెలపండి. ఈ నియమాలను ఉపయోగించి వీట్‌స్టన్ బ్రిడ్జికి సంతులన నిబంధనను రాబట్టండి.

(b) 10 V emf, 3 Ω అంతర నిరోధం గల ఒక బాటరీని నిరోధకానికి సంధానం చేశారు. వలయంలోని విద్యుత్ ప్రవాహం 0.5 A అయితే, ఆ నిరోధకం నిరోధం ఎంత ?

**21.** (a) రేడియోధార్మికత అంటే ఏమిటి ? రేడియోధార్మిక క్షయా నియమాన్ని పేర్కొనండి. రేడియోధార్మిక క్షయం స్వభావం ఒక ఘాత ప్రమేయంగా ఉంటుందని చూపండి.

(b) ద్రవ్యరాశి సంఖ్యలు, 27, 64 గా ఉన్న కేంద్రకాల వ్యాసార్థాలను పోల్చండి.

- o 0 o -